క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



జక్రాన్‌పల్లి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని తొర్లికొండ, కొలిప్యాక్ గ్రామాల్లో ఆదివారం ఆయన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకిరావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రూ.5లక్షలు,ఆసరా పింఛన్ రూ.4వేలు, గ్యాస్ సిలిండర్ రూ.500లకే అందజేస్తామన్నారు. పార్టీ నాయకులు పాలాసాని శ్రీనివాస్, తొర్లికొండ నర్సారెడ్డి, బాలయ్య, అబ్బగోని రవిగౌడ్, సైరి నరేష్, బోండ్ల శ్రీధర్, తంబాకుల గంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్‌నాగారం: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆదివారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా దంపతులు దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన మధుశేఖర్



నిజామాబాద్‌నాగారం: సీఎం కేసీఆర్‌ను ఆదివారం హైదరాబాద్‌లో వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు ఉన్నత పదవి ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, ధన్యవాదాలు తెలిపారు.

మట్టిస్నానంతో ఆరోగ్యం



ఖలీల్‌వాడి: మట్టి స్నానంతో ఆరోగ్యం బాగుంటుందని యోగా గురువు సిద్ధిరాములు అన్నారు. నగరంలోని సుభాష్‌నగర్ స్విమ్మింగ్‌పూల్‌లో ఆదివారం యోగా సమితి ఆధ్వర్యంలో పలువురు మట్టి స్నానం చేసి, అనంతరం యోగా చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వారంలో ఒకసారైన మట్టిస్నానం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం రూరల్ కన్వీనర్‌గా శ్రీకాంత్‌రెడ్డి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) నిజామాబాద్ రూరల్ కన్వీనర్‌గా అరికెల శ్రీకాంత్‌రెడ్డిని జిల్లా అధ్యక్షుడు సందగిరి రాజశేఖర్‌రెడ్డి నియమించారు. ఈమేరకు ఆదివారం ప్రవాస్ యోజనలో భాగంగా రూరల్ నియోజకవర్గానికి విచ్చేసిన అస్సాం ఎమ్మెల్యే తరంగ గోగయి నియామకపత్రాన్ని అందజేశారు. డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమన్న, రూరల్ అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జేడబ్ల్యూహెచ్‌ఆర్‌సీ సిటీ చైర్మన్‌గా శ్రీకాంత్



మోపాల్(నిజామాబాద్‌రూరల్): సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సిటీ చైర్మన్‌గా బోర్గాం(పి) గ్రామానికి చెందిన దండు శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈమేరకు ఆదివారం కౌన్సిల్ సౌత్ ఇండియా వర్కింగ్ చైర్మన్ డాక్టర్ గంప హనుమాగౌడ్, రాష్ట్ర చైర్మన్ నోముల సంపత్ గౌడ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. స్టేట్ డైరెక్టర్ మాలవు నారాయణ, ఓబీసీ చైర్మన్ యశ్వంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం!

- నగరంలో దర్జాగా అక్రమ నిర్మాణం
- పట్టించుకోని అధికారులు
- ఫిర్యాదుదారుడికి బెదిరింపులు



నగరంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణం

నిజామాబాద్‌నాగారం: నగరంలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండాపోయింది. ఏ డివిజన్‌లో, గల్లీలో చూసినా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతునే ఉన్నాయి. ఫిర్యాదు రాలేదని టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈక్రమంలో అహ్మద్‌పుర కాలనీలో అక్రమ నిర్మాణం చేపడుతున్నారని ఇటీవల ఓ సామాన్యుడు ముందుకు వచ్చి మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ అధికారులు ఫిర్యాదుదారుడి పేరును అక్రమ నిర్మాణాలు కడుతున్న వారికి ఇచ్చారు. దీంతో సదరు ఫిర్యాదుదారుడికి బెదిరింపులు మొదలయ్యాయి.

ఈ నెల 4న ఫిర్యాదు..

నగరంలోని అహ్మద్‌బజార్‌లో ఎలాంటి అనుమతి లేకుండా స్థల యజమానులు భవనం నిర్మిస్తున్నారు. దీనిపై ఈ నెల 4న మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో జుబేర్ అహ్మద్ అనే వ్యక్తి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు మౌనంగా ఉండిపోవడం వెనుక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఫిర్యాదుదారుడికి బెదిరింపు కాల్స్ రావడంతో ఈ విషయమై సదరు వ్యక్తి టౌన్‌ప్లానింగ్ అధికారులను అడిగితే మాకేం తెలియదని బుకాయించారని ఆవేదన వ్యక్తం చేశారు.

రూ.లక్షల్లో ముడుపులు!..

నగరలో ఎక్కడ అక్రమ నిర్మాణం జరిగినా టౌన్‌ప్లానింగ్ అధికారులే అండగా ఉంటున్నారని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలు జరిగితే రూ. లక్షల్లో ముడుపులు అందుతాయని అందుకే అండగా ఉంటారనే నానుడి వినిపిస్తుంది. అక్రమ నిర్మాణాలు జరిగితే అధికారులు ఎవరూ కూడ చర్యలు తీసుకోరు. ఒకవేళ ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేస్తే ఫిర్యాదుదారుల వివరాలను అధికారులు అక్రమార్కులకు అందిస్తున్నారు. దీంతో అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమిషనర్ దృష్టిసారిస్తేనే టౌన్‌ప్లానింగ్ గాడిలో పడుతుందని, లేకుంటే అంతే సంగతులని పలువురు చర్చించుకుంటున్నారు.



నిర్మాణానికి ముందు స్థలాన్ని చదును చేస్తున్న దృశ్యం

బీజేపీకి కార్యకర్తలే బలం

సుభాష్‌నగర్: భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి కార్యకర్తలే బలం అని కర్ణాటకలోని దాసరహల్లి ఎమ్మెల్యే ఎస్ మునిరాజ్ పేర్కొన్నారు. బీజేపీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేల ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన నగరంలో పర్యటించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన అర్బన్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మునిరాజ్‌ను రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీజేపీకి కార్యకర్తలే పునాదులని, కార్యకర్తలు బలంగా ఉంటేనే నాయకులుగా తాము ముందుకు వెళ్లగలుగుతామని తెలిపారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అవినీతికి ఆస్కారం లేకుండా పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని, అందుకే ప్రజలు తరిమికొట్టారని పేర్కొన్నారు. నిజామాబాద్ అర్బన్‌లో బీజేపీ జెండా ఎగురవేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా ఉండి ఎన్నికల్లో విజయం సాధించాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, నాయకులు, కార్పొరేటర్లు పంచరెడ్డి లింగం, న్యాలం రాజు, స్వామి యాదవ్, పంచరెడ్డి ప్రవళిక, రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ శివప్రసాద్, కైజర్, మాస్టర్ శంకర్, ఎర్రం సుదీర్, ఇల్లెందుల ప్రభాకర్, బంటు రాము, దొంతుల రవి, తదితరులు పాల్గొన్నారు.



ముని రాజ్‌ను సన్మానిస్తున్న ధన్‌పాల్



సమావేశంలో మాట్లాడుతున్న మునిరాజ్, పాల్గొన్న జిల్లా బీజేపీ నాయకులు

రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

- డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి
- ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



జక్రాన్‌పల్లిలో..



వినాయక్‌నగర్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి, నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

ఖలీల్‌వాడి: దేశానికి దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేనివి అని డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. నగరంలో ఆదివారం రాజీవ్ గాంధీ జయంతిని పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన, పార్టీ నేతలతో కలిసి వినాయక్‌నగర్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం, కాంగ్రెస్ భవన్‌లోని రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మానాల మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ యువకులకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించారని, భారతదేశంలో సాంకేతిక రంగంను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబ సభ్యులను తక్కువ చేయడాన్ని కాంగ్రెస్ శ్రేణులు ఖండించాలన్నారు. అలాగే వినాయక్ నగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిజామాబాద్ మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకుడు డి.సంజయ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బీన్‌హందాన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, విపుల్ గౌడ్, నరేందర్ గౌడ్, సంతోష్, ఈసా, సుధాకర్ రావు, వినయ్, ధర్మగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో..

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, యూత్ అధ్యక్షుడు వినోద్, లక్ష్మణ్, వసంత్‌రావు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ మేయర్ సంజయ్ ఆధ్వర్యంలో..

బీజేపీలో పలువురి చేరిక

బాల్కొండ/మోర్తాడ్: మోర్తాడ్ మండలం దొన్‌పాల్, రామన్నపేట్ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు యువకులు ఆదివారం బీజేపీలో చేరారు. బాల్కొండలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన యువకులతో మల్లికార్జున్‌రెడ్డి

ఘనంగా తీజ్ వేడుకలు



నవీపేట: మండలంలోని అబ్బాపూర్(బి) తండాలో ఆదివారం గిరిజనులు తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజన యువతులు తొమ్మిదిరోజులుగా పూజించిన గోధుమ మొలకలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు. సర్పంచ్ జ్యోతి, బీఆర్‌ఎస్ నాయకులు శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరించాలి



వేల్పూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, పథకాలను ప్రజలకు వివరించాలని మండల బిఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్ చేపట్టారన్నారు. నాయకులు రేగుల్లరాములు, సామ మహిపాల్, మిట్టపల్లి మహిపాల్, పిట్లసత్యం పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

ఆర్మూర్‌టౌన్: పద్మశాలీ కులస్తులు రాజకీయకంగా ఎదగాలని పద్మశాలి సంక్షేమ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌దాస్, కొక్కుల రమాకాంత్‌లు అన్నారు. ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో ఆదివారం వారు మాట్లాడారు. సెప్టెంబర్ 3న అఖిల భారత, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న పద్మశాలి రాజకీయ శంకరావం పోస్టర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి సభ్యులు ఏడెల్లి శ్రీనివాస్, బండి అనంత్ రావు, నందల లింబాద్రి, కొక్కుల మనోహర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఖలీల్‌వాడి: నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో ఆదివారం కార్పొరేటర్ గడుగు రోహిత్, నవాజ్ ఆధ్వర్యంలో 52వ డివిజన్‌కు చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాహెర్ బీన్ హందాన్ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. పీసీసీ మెంబర్ ఈసా, నగర మైనార్టీ అధ్యక్షుడు ఎజాజ్, మాజీ కార్పొరేటర్ ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జైలర్(తెలుగు)- 1.10.4.20.7.30. 10.40
స్క్రీన్-2	గదర్-2(హిందీ)-10.20.7.30 భోళాశంకర్(తెలుగు)-1.30.4.20 10.30
స్క్రీన్-3	గదర్-2(హిందీ) -1.10.4.20.10.30 భోళాశంకర్(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డీడీ రిటర్న్స్(తెలుగు)-10.00 రఘువరన్-బిటెక్(తెలుగు)-12.45 జైలర్(తెలుగు)-3.35 డీడీ రిటర్న్స్(తెలుగు)-7.35 గదర్-2(హిందీ) -9.45
స్క్రీన్-2	గదర్-2(హిందీ)-12.00 జైలర్(తెలుగు)- 3.35.6.35.10.00
స్క్రీన్-3	జైలర్(తెలుగు)- 10.00 ఫిజ్జా 3 ది మమ్మీ(తెలుగు)-1.25 బ్లూ బీటల్(ఇంగ్లీష్)-4.25.10.30 యోగి(తెలుగు)-7.15
స్క్రీన్-4	బ్లూ బీటల్(తెలుగు)-10.10 ప్రేమ్‌కుమార్(తెలుగు)-1.00 భోళా శంకర్(తెలుగు) -4.10 మిస్టర్ ప్రెగ్నెంట్(తెలుగు)-7.30 ఓఎంజీ-2(హిందీ)-10.30
దేవి	రఘువరన్-బిటెక్(తెలుగు)- 8.00.2.15 యోగి(తెలుగు)- 6.00. 9.15
నటరాజ్	గదర్-2(హిందీ)
లలితామహల్	భోళా శంకర్(తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,700	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	56,347		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	40	60
బెండకాయ	23	35	పచ్చిమిర్చి	45	60
బీరకాయ	35	60	దోసకాయ	20	30
దొండకాయ	25	40	ఆలుగడ్డ	20	40
జిల్లీసుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	40	60	బీట్‌రూట్	35	50
పాలకూర	25	40	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	35	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

బోధన్: ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్, ఆయన సతీమణి అయేషా ఫాతిమాపై కాంగ్రెస్ మండల నాయకులు అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీంద్రయాదవ్, మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బెంజర గంగారాం పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలు నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. సాలూరలో బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి హయాంలో చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండీ షకీల్, బుద్దె రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

కొనసాగుతున్న రిలే దీక్షలు



బోధన్: పట్టణంలోని ఎన్డీఎస్‌ఎల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు ఆదివారం 16వ రోజు కొనసాగాయి. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ప్రభుత్వం కనికరించి తమకు బకాయి వేతనాలు చెల్లించి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. పలువురు కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరాలి



ఆర్మూర్‌టౌన్: రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి, పార్టీ జెండా ఎ గరాలని మహారాష్ట్రలోని వనీ నియోజకవర్గ ఎమ్మెల్యే సంజీవరెడ్డి బాపురావు అన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన వాల్ పెయింట్ అభియాన్‌లో భాగంగా ఆర్మూర్‌లో ఆదివారం ఆయన పర్యటించారు. 53వ బూత్‌లో బీజేపీ వాల్ పెయింటింగ్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రా ష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కుటుంబపాలన కొనసాగుతుందన్నారు. ప్రధా ని మోదీ దేశ అభివృద్ధి కోసం కృషిచేస్తున్నారన్నారు. నాయకులు ఉదయ్, ఆకుల సంగీత శ్రీనివాస్, నర్సింహారెడ్డి, జెస్సు అనిల్, పాలెపు రాజు, విజయభారతి, ప్రశాంత్ పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం

రుద్రూర్: స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 23న స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మండల కేంద్రంలో వివిద అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంఖుస్థాపనలు చేయడానికి వస్తున్నారన్నారు. జెడ్పీటీసీ నరోజి గంగారాం, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, తోట సంగయ్య, నాగేందర్, రాము, కిశోర్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ల రికవరీ

రుద్రూర్: పలువురు బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. కోటగిరి, పోతంగల్ మండలాలకు చెందిన ఐదుగురు బాధితులు ఫోన్లు పోగొట్టుకోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వారి ఫోన్లను గుర్తించి, బాధితులకు ఆదివారం అందజేశారు. ఎస్సై సందీప్, ఏఎస్సై బాల్‌సింగ్, కానిస్టేబుల్‌లు ఉన్నారు.

ముదిరాజ్ ప్లీనరీ పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఆదివారం ముదిరాజ్ ప్లీనరీకి సంబంధించి పోస్టర్‌లను సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మెతుకు శివకుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఈ నెల 25న హైదరాబాద్‌లో ముదిరాజ్ ప్లీనరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యాలో సంఘ సభ్యులు తరలిరావాలని పేర్కొన్నారు. కార్యదర్శి రాజేంద్రప్రసాద్, మొగిలి, సతీస్, శ్రీనివాస్, అబ్బులు, రమేష్, రంజిత్, చతుర్వేద, గోపి, తదితరులు పాల్గొన్నారు.